# రంకేశవమ్

డిటెక్టివ్ కథ

ఎమ్.వి.వి. సత్యనారాయణ

(గతవారం తరువాయి)

6

*గదికి తాళం పెట్టివుంది. కానిస్టేబులు తాళం తెరిచాడు. డిటెక్టివ్ శిరీష్ లోపలకు నడిచాడు. గదిలో పందిరి మంచం వుంది. మంచానికి యిటువైపు గాజు అద్దాల కిటికీ వుంది. కిటికీ వద్ద గాజు పెంకులు పడి వున్నాయి. కిటికీలోంచి అవతలకి వెళ్ళడానికి వీలుగావుంది.*

*శిరీష్ కిటికీలోంచి బయటికి చూశాడు. తోట...తోట అవతల రోడ్డూ కనిపిస్తున్నాయి. ఎక్కడో దూరంగా వుంది నగరం. తర్వాత బెడ్ వైపు వచ్చాడు శిరీష్.*

బెడ్‌మీద తెల్లటి దుప్పటి పరచివుంది. పగిలిన కిటికీ అద్దం తప్పించి గదిలో దుస్సంఘటన తాలూకు ఆనవాలు లేదు. శిరీష్ గదిలోంచి బయటికి నడవ బోయాడు. కేశవ్ ఎదురయ్యాడు.

"హలో...మీరు..." అన్నాడు కేశవ్.

"శిరీష్ అంటారు. అపరాధ పరిశోధకుడిని!"

కేశవ్ నవ్వాడు. "నేరస్తురాలు దొరికి పోయిందను కుంటాను!" అన్నాడు. శిరీష్ నవ్వలేదు. "ఆ విషయమే నిర్ధారణ చేయాలన్నాడు యిన్‌స్పెక్టర్ కుమార్! ఒక్కసారి తోటలోకి వెళ్లివస్తాను!" అన్నాడు.

కేశవ్ తలూపి అడ్డు తప్పుకున్నాడు.

శిరీష్ తోటలో కిటికీ క్రిందకు వచ్చాడు. కిటికీ ప్రక్కనే నీటి గొట్టంవుంది. గొట్టంమీద మట్టి మరకలూ, వ్రేలిముద్రలూ, పాదాలముద్రలూ అచ్చు పడి వున్నాయి. తోటలో మెత్తటి మన్ను వుంది. మన్నులో అడుగుజాడలున్నాయి. అక్కడక్కడా గాజు పెంకులు పడివున్నాయి.

కానిస్టేబులును పిలిచాడు శిరీష్. "ఈ అడుగు జాడలూ, వ్రేలిముద్రలూ పోలీస్ రికార్డ్సులో వున్నా యేమో... కుమార్ పరిశోధించారా?" అన్నాడు.

కానిస్టేబులు తలూపి, "ఫోటోలు తీసుకున్నారు సార్! అంతకంటె ఎక్కువగా నాకు తెలియదు సార్!" అన్నాడు.

శిరీష్ తోటమొత్తం వెతికాడు. ఎక్కడా ఎలాంటి ఆధారమూ దొరకలేదు. తిరిగి మేడమీద గదిలోకి వచ్చాడు. గాజుపెంకులు పరిశీలించాడు. పెంకుల మీద అక్కడకూడా మట్టి అంటి వుంది. డిటెక్టివ్ శిరీష్ గదికి తాళం పెట్టించి కుమార్‌ను కలిశాడు.

"అడుగుజాడలా? జ్యోతి ఎవరో కిరాయి గూండాను ఏర్పాటుచేసుకుని వుంటుంది. తాను దగ్గరగావుండి హత్య చేయడం కళ్ళారా చూచి మరీ వెళ్ళివుంటుంది. కిరాయి గూండా ఎవరో తెలుసు కుంటున్నాం. అడుగు జాడలూ, వ్రేలిముద్రలూ పాత నేరస్థుల అడుగుజాడలతో, వ్రేలిముద్రలతో పరిపోల్చు తున్నాం." అన్నాడు కుమార్.

"కిరాయి గూండాను ఏర్పాటు చేసుకుంది జ్యోతి. గూండా కిటికీలోంచి ప్రవేశించాడు. జ్యోతి అప్పటికే గదిలో వుందనుకుందాం. గూండా కిటికీ అద్దాలు పగలగొట్టుకుని వచ్చాడు. గూండా అలారావడం రావ్ కళ్ళారా చూచి వుంటాడు. అద్దాలు పగిలి పెంకులవడం చెవులారా వినివుంటాడు. చూచీ వినీ వూరుకోడు కదా! కత్తికి ఎదురు రొమ్ము యిచ్చి పొడిపించుకోడుకదా! హత్య జరిగాక జ్యోతి ఎలా బయటపడివుంటుంది? ఆమె తిరిగి బంగళాకు వచ్చిందా? ఆ విషయం నిర్ధారణ చేసు కున్నావా? లేదూ...కిటికీలోంచి గదిలోకి వచ్చింది అంటావా? ఒక ఆడది-అందులోనూ ఏమాత్రమూ అనుభవం లేనిది నీటిగొట్టంమీద నుండి మేడమీది గదిలో ప్రవేశించగలదా?" అడిగాడు శిరీష్.

కుమార్ యిబ్బందిగా కదిలాడు. "గూండా గదిలోనే దాక్కుండి రావ్ పరాకుగా వున్నప్పుడు కత్తితో పొడిచి చంపాడేమో!"

"అప్పుడు కూడా కత్తితో ముందుభాగంలో పొడ వడు. వీపులో పొడుస్తాడు. గదిలోకి అద్దాలు పగల గొట్టు కుని ప్రవేశించివుంటే ఆ విషయం పగిలిన గాజు పెంకులద్వారా రావ్ గుర్తించే అవకాశంవుంది. మరో విషయం! జ్యోతి ప్రోద్బలంతో హత్యజరిగి వుంటే జ్యోతి అన్నిరకాలా జాగ్రత్తలు తీసుకుంటుంది. తన జేబురుమాలు పరచి దానిమీద శవాన్ని పడుకో బెట్టదు. హత్య మంచం మీదే జరిగింది. అతడు అనుమానించని వ్యక్తి ఎవరో హత్య చేసి వుండవచ్చును. నువ్వన్నట్టు కిరాయి గూండాకి కూడా అలాంటి అవ కాశం దొరకవచ్చును-అతడు రావ్‌కి పరిచయస్తుడే అయి వుంటే!"

వ్రేలిముద్రల నిపుణుడు గుమ్మంవద్ద ఆగాడు.

"రండి!మీకోసమే ఎదురు చూస్తున్నాను." అన్నాడు. కుమార్.

"వ్రేలిముద్రలు, పాదాలూ పాతనేరస్తుల ముద్ర లతో పరిపోల్చాను సార్!"

"ఎవరివి?"

"కామయ్య, 47, పార్క్‌వీధి, ఫోర్‌టవున్ పరిధిలో వున్నాడు."

ఇన్‌స్పెక్టర్ కుమార్, డిటెక్టివ్ శిరీష్ పార్క్‌వీధిలో ఆ యింటిముందు జీపు దిగారు. కామయ్య యింటి అరుగుమీద కూర్చున్నాడు. భయంకరమైన ముఖ కవళికలకు గుబురు మీసాలు తోడు అయ్యాయి. స్ఫోటకం మచ్చల మొహం! గళ్ళ బనీనుమీద ఎర్రటి లుంగీ బిగించి బెల్ట్ పెట్టాడు

ఇన్‌స్పెక్టర్‌ను చూడగానే కామయ్య మెల్లగా లేచి,



''హల్ ...సార్!'' అన్నాడు.

''మొన్నరాత్రి నువు వూరి చివర బంగళాకు వెళ్ళావు కదూ!'' అన్నాడు కుమార్.

''లేదుసార్!''

అతడి మాట ముగియకముందే గడ్డంక్రింద ఫట్ మని తగిలింది. కామయ్య వెనక్కి ఒక అడుగు వేశాడు. ఆ తర్వాత అతడి పొట్టలో పంచ్ తగిలింది. కామయ్య పొట్ట పట్టుకున్నాడు. చెంప ఛెళ్ళమంది. గిరున తిరిగి కింద పడ్డాడు.

''వెళ్ళావా, లేదా?'' గద్దించాడు కుమార్.

''వెళ్ళాను సార్!'' అన్నాడు కామయ్య.

''రావ్‌ను ఎందుకు చంపావ్?''


''నేను చంపలేదుసార్! అప్పటికే చచ్చిపడివున్నాడు సార్!''

కుమార్ మరల పులిలాగా దూకబోయాడు. శిరీష్ అతడి భుజం పట్టుకుని వారించాడు.

''నిన్ను ఎవరు పంపించారు?'' అడిగాడు శిరీష్.

''లాల్ జైన్!''

శిరీష్ అతడి చిరునామా రాసుకుని, ''కుమార్! నువు యీ విషయం చూసుకో! నేనొకసారి బంగళాకు వెళ్లి వస్తాను!'' అన్నాడు.




"బంగళాకా? ఎందుకు?" అడిగాడు కుమార్.

"లాల్ జైన్ బంగళాకు వచ్చివున్నట్టు ఎవరయినా చెబుతారేమో చూస్తాను! కామయ్యకూ రావ్‌కూ సన్నిహిత సంబంధం వున్నదేమో కనుక్కుంటాను."

## 7

"రావ్‌గారు చనిపోయిన రోజు పగటిపూట లాల్ జైన్ యిక్కడికి వచ్చారు సార్!" అన్నాడు గంగయ్య.

"అతడు ఏవిషయం గురించి మాట్లాడాడో తెలుసా?" అడిగాడు డిటెక్టివ్ శిరీష్.

"యాభైవేల రూపాయిల నగను రావ్‌గారు షాపులోంచి అరువు తీసుకు వెళ్ళారట సార్! లాల్ జైన్‌గారు బాకీ వసూలు చేసుకోవడం కోసం వచ్చారు సార్!"

"రావ్‌ను చంపమని లాల్ జైన్ ఒక కిరాయి గూండాను బంగళాకు పంపించాడు. బాకీ వసూలు విషయంలో యిక్కడ ఘర్షణ జరిగిందా?"

అవునుసార్! నగను ఎవరు తీసుకువచ్చారో తెలియదు. అరువు రశీదుమీద వున్న సంతకంతో యిద్దరి సంతకాలూ సరిపోలలేదు. కవలల్లో ఖచ్చితంగా నగను ఒకరు తీసుకు వచ్చారంటాడు లాల్ జైన్. అతడిని అవమానించి పంపేశారు కవలలు."

శిరీష్ ఆలోచనలో పడ్డాడు.

"ఇంట్లో కేశవ్ వున్నారా?"

"వున్నారు సార్!"

"ఆయన వద్దకు తీసుకు వెళ్తావా?"

గంగయ్య దారి తీశాడు..

"అడగండిసార్! అపరాధ పరిశోధనకు నేనెలా సహకరించగలను?" అన్నాడు కేశవ్.

లాల్ జైన్ విషయం చెప్పాడు శిరీష్. కేశవ్ కళ్ళు పెద్దవయాయి. "రావ్ గానీ, నేనుగానీ లాల్ జైన్ నుండి నగను తీసుకురాలేదు. అతడు మామీద ఎలా నేరం మోపాడో తెలియలేదు! అయినా అరువు తీసుకు రాగల ఆర్థిక దుర్బలత్వం మాయిద్దరికీ లేదు. రావ్ తెచ్చివుంటే నగను నాకు చూపించకుండా వుండడు!" అన్నాడు కేశవ్.

"రావ్‌గారి గదిని సోదాచెయ్యాలని వుంది. మీకు అభ్యంతరమా?"

"దేనికి?"

"లాల్ జైన్ అనుమానం నిరాధారమయివుంటే హత్యకు పురికొల్పవలసిన అగత్యం అతడికేం వుందో కనిపెట్టాలి. రావ్‌గారి గదిలో అందుకు ఆధారాలు దొరుకుతాయమో చూడాలి! ప్లీజ్.. మీరు సహకరించాలి!"

కేశవ్ తలూపాడు.

"గంగయ్యను నాకు వదిలిపెట్టగలరా? మీ మనిషిగా-"

"మీమీద నాకెలాంటి అనుమానంలేదు శిరీష్‌గారూ!"

"థాంక్స్!"

రావ్‌గదిలో ప్రవేశించాడు శిరీష్. కానిస్టేబులును గుమ్మంవద్దనే వుండి ఎవరయినా వస్తూవుంటే ముందే హెచ్చరించమని ఆదేశించాడు. శిరీష్ వెతుకుతున్నాడు. తలుపులమీదా, పెట్టెలమీదా, పందిరి మంచం చెక్క ఫ్రేముమీదా, గాడ్రేజ్ బీరువా మీదా, యితర ఫర్నిచర్ మీదా అతడి పరిశోధన సాగుతోంది. మధ్యమధ్య పౌడర్ చల్లుతున్నాడు. సెలోఫెన్ టేపు తీస్తున్నాడు. కాగితం మీద మధ్యమధ్య రాసుకుంటున్నాడు.

ఏవో వస్తువులు వెతుక్కుంటున్నాడు. పరిశోధనలో మునిగిపోయివున్న శాస్త్రజ్ఞుడిలాగా వున్నాడు.

## 8

లాల్ జైన్ భయంగా చూశాడు.

"కామయ్యను రావ్ గదికి పంపించారు మీరు. రావ్‌ను హత్య చెయ్యమని చెప్పారు.ఎందుకు పంపించారో, ఎందుకు హత్య చెయ్యమన్నారో మాకు కారణాలు తెలిశాయి. హత్యకు ప్రోద్బలం యివ్వడం ఎలాంటి పెద్దనేరమో మీకు చెప్పనక్కరలేదు కదా!" అన్నాడు క్రయిమ్ బ్రాంచ్ యిన్‌స్పెక్టర్ కుమార్.

లాల్‌జైన్ మొహం వాడిపోయివుంది. గిల్లితే మొహాన నెత్తురు రాలేనట్టు తెల్లగా పాలిపోయివుంది.

"నన్ను క్షమించండి సార్! యాభైవేల రూపాయిల నగ పోయిందని ఆవేశపడి పోయాను. ఆ వుద్రేకంలో ఏంచేస్తున్నానో నాకే తెలియలేదు. కామయ్య గురించి మార్కర్క్ చెప్పాడు. రావ్‌ను కేవలం బెదిరించి రమ్మని మాత్రమే పంపాను. రావ్ చచ్చిపోతే నాకు లాభం ఏముంది? చెప్పండి సార్ చెప్పండి" అన్నాడు లాల్ జైన్.

కానీ...మీ డబ్బు రప్పించడానికి పట్టం వుంది.

### మున్నీ కోసం

చిరునవ్వుల వెన్నెల
నిశ్శబ్దంలోకి జారిపోయింది
నాగావళి యిసక మింగి మింగి అందర్నీ
ఆకాశం మొహం చూస్తూ
మొసల్లా ఏడుస్తోంది-
యే తల్లి పేగు కదలికల్లోని
కాంక్షల్ని పంచుకోవాలిక?
యే నాన్న నిశీధి గర్భాన్ని పగలగొట్టి
వెన్నెల్లా వెలిగేడు
నువ్వు లేకండా??
(మున్నీ కోసం)

-యగళ్ల రామకృష్ణ.

## నాలో నేను

కోనసీమ కొబ్బరి శోభ చూడాలని వెళ్ళా
ముచ్చటగా కొబ్బరి తోటలు చూసే వేళ!
కొబ్బరి రెమ్మలెందుకలా వణుకుచున్నవి?
ఉద్యోగుల గుండెల్లో గుబులు కాబోలు
రవి బంగారు కిరణాల సొబగులు పోక
ఆ చిరుచెమట లెందుకు?
గ్రామోద్యోగుల పునాదులు కదిలిన కన్నీరు కావచ్చు
పచ్చని కొబ్బరి వాడి, వాపోయినట్టున్నదేమి?
పింఛను పుచ్చుకుంటున్న, అతని లెఖల పట్టికలో
మసకబారిన కనుల మాయాజాలమేమో!
గోదారి కలకలా నవ్వి గలగలా ప్రవహించిం దెందుకని!
ప్రమోషనొచ్చిన ఆఫీసరులా అదరి పడుతున్న దేమిటి!
కటింగులొచ్చి కాలం ఆగుతుందనా!
సర్వీసు ముగుస్తుందనా!
విని చదివిన రచయిత కలం విలపించి వ్రాయ దెందుకు!
రచన తిరిగి వస్తుందనా
నిజం పత్రికలు వ్రాయలేదెందుకో!
జర్నలిష్టుల గుండెల గుబులు కాబోలు
ఎర్రని వరద గోదారి ఏరుగా పారుతుందనే భయం
నవ్వింది నా కలం, వెక్కిరించింది పిచ్చిగా
వద్దు, నా కలం రాజహంసలా వ్రాయాలి
కోనసీమ పండాలి, కొబ్బరి రెమ్మలు నవ్వాలి
గోదారి గలగలా పాడాలి
మన రాష్ట్రం సుభిక్షం కావాలి
పేదాసాదా నవ్వాలి, అన్నపూర్ణమే అవ్వాలి
రాజరాజేశ్వరి మాకు అభయ హస్తమివ్వాలి

కావరిపాటి విజయలక్ష్మి

మీరు వట్టాన్ని మరచిపోయి మీచేతిలోకి తీసుకున్నారు.''

''ఒప్పుకుంటానుసార్! కాని...కామయ్య ఈ హత్య చెయ్యలేదు. నా వల్లకానీ, కామయ్యవల్లకానీ రావ్‌హత్య జరగలేదు. మీరు వెంత పూచీకత్తు యివ్వమంటే అంత యివ్వడానికి నేను సిద్ధంగావున్నాను!''

రైటర్‌ని పిలిచాడు కుమార్.

లాల్ జైన్ వద్దనుండి పూచీకత్తు రాయించి తీసుకుంటున్నాడు రైటర్. పోలీస్ స్టేషన్ వాకిట్లో డాట్సన్ కారాగింది. డిటెక్టివ్ శిరీష్ భారీ అడుగులు వేసుకుంటూ స్టేషన్ భవనంలోకి వచ్చాడు. అతడిచేతిలో ప్రింట్లు వేసిన వ్రేలిముద్రలున్నాయి.

''కవల్లో చనిపోయినవాడి వ్రేలిముద్రలు యిస్తావా కుమార్!'' అన్నాడు శిరీష్.

''కుమార్ మారు మాట్లాడకుండా బల్లసొరుగు తెరచి కవర్ అందించాడు. శిరీష్ వెనక గదిలో ఏకాంతంలోకి వెళ్ళిపోయాడు. అతడు తిరిగి వచ్చే టప్పటికి లాల్ జైన్‌నూ, కామయ్యనూ కలిపి ఒకే సెల్‌లో వేసివుంచాడు కుమార్.

''చనిపోయినవాడు రావ్ అనుకుంటే అతడి వ్రేలిముద్రలు ప్రస్తుతం కేశవ్‌గా చలామణీ అవుతున్న కవల సోదరుడి గదిలో దొరుకుతున్నాయి. ప్రస్తుతం ఈ శవం వ్రేలిముద్రలు కేశవ్‌వని భావించాలి! ఆధారం ఇదిగో.. స్పష్టంగా తెలుస్తోంది. బతికివున్నవాడి వ్రేలి ముద్రలు-అతడు కేశవ్‌గా చలామణీ అవుతున్నాడన్న విషయం గుర్తుంచుకోవాలి, అవి రావ్ గదిలో బీరువాలో తలుపులమీదా, కిటికీ రెక్కలమీదా, పందిరి మంచం కొయ్య పనితనం మీదా లభ్య మయాయి. అంటే......'' అన్నాడు శిరీష్.

''అంటే...''

''చనిపోయాక వాళ్ళ వ్రేలిముద్రలు తారుమారయాయి!''

''అద్భుతం! నేర ప్రపంచంలోనే యిది అద్భుతం!''

శిరీష్ నవ్వి, ''కుమార్! ఈమధ్య కేసులు లేక నీకు మతి బూజుపట్టిపోయింది. వ్రేలిముద్రలు ఎలా తారుమారవుతాయి? కళేబరాలు మారితే తప్ప!'' అన్నాడు.

''చనిపోయినవాడు కేశవ్! యాం ఐ కరెక్ట్?''


''ఆహా!! ఆనోటితోనే రావ్ యీహత్య చేయడానికి మోటివ్ చెప్పు!''

''నగ లాల్‌జైన్ వద్ద కొట్టేసిన నగ!''

''అంతేనా? జ్యోతిని బలవంతంగా అనుభవించిన నేరం కప్పబడిపోవడానికీ, నగ తాలూకు పూర్తిహక్కును సొంతం చేసుకోవడానికీ, కేశవ్‌కి పంచి యివ్వ వలసిన వాటాకు హక్కుదారుడు లేకుండా చేయడం-యివన్నీ మోటివ్స్! కేశవ్‌తో మాట్లాడుతూ అతిసామీప్యంలో వుండి అనుమానంరాని వ్యక్తిగా సంచరిస్తూనే అకస్మాత్తుగా కత్తితో పొడిచి చంపేశాడు రావ్. శవాన్ని అలాగే తన గదిలో వుంచి అతడి గదిలోకి వెళ్ళి జ్యోతి మరచిపోయిన జేబురుమాలును శవం క్రింద ప్లాంట్ చేశాడు. తర్వాత గదిలోకి అద్దం తలుపు పగలగొట్టి కామయ్య ప్రవేశించాడు. గంగయ్య ఆ రాత్రి భవనంలో వున్నాడు. చప్పుడు విని మేడమీదకు వచ్చాడు. ఎవరో వస్తున్న అలికిడికి కామయ్య పారిపోయాడు. కామయ్య వచ్చేటప్పటికే కేశవ్ శవమయిపోయాడు. మనుషులను గుర్తుపట్టలేనంత దగ్గర పోలికలున్నవాళ్ళను కూడా వ్రేలి ముద్రలు విడదీసి చూపిస్తాయి. ఈ సంగతి రావ్ మరచిపోయాడు.'' అన్నాడు శిరీష్.

అప్పుడే గదిలోకి జ్యోతి ప్రవేశించింది.

ఆమెకు ఏం చెప్పాలో అపరాధ పరిశోధకులకు యిద్దరికీ ఏమీ తోచలేదు. ఆమెను రేప్ చేసినవాడు యింకా బతికే వున్నాడు! ●



పూర్ణకుంభాల ముగ్గు. S. రమాదేవి.